RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | మంగళవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 130 | ఏప్రిల్ 15, 2025 | వెల : రూ.3-00



రోడ్లపై ధాన్యం

వాహనదారులకు ప్రమాదాలు..!

4లో..

- సమాజానికి మీరే రక్ష.. ధైర్యమే రక్షణ కవచంగా సాగాలి
- పోలీస్ శాఖలో ఆగని ఆత్మహత్యలు..
- పని ఒత్తిడి, వేధింపులు, వ్యక్తిగత సంబంధాలే కారణాలు..?
- మోటివేషనల్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పలువురి సూచన




# ఖాకీ.. ఆత్మస్థైర్యం కోల్పోవద్దు..!

**వేద న్యూస్, ఫోకస్ టీమ్ :**

సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చి.. తామున్నామంటూ ధైర్యం చెప్పి.. సతమతమవుతున్న సందర్భం నుంచి బాధితులకు సమస్యలు పరిష్కారమయ్యేలా చొరవ చూపే ఖాకీల్లో కొందరు.. ఆత్మస్థైర్యం కోల్పోతు న్నారు. ప్రజలకు రక్షగా ఉండాల్సిన వారిలో.. ధైర్యం సన్నగిల్లుతున్నది. తమకు వచ్చే తాత్కాలిక సమస్యకు శాశ్వత పరిష్కారంగా సూసైడ్ చేసు కోవడం పోలీస్ శాఖలో ఆందోళన కలిగి స్తోంది. సమస్యలకు పరిష్కారాలు వెతుక్కోకుండా ఆత్మహత్యలే దిక్కుగా కొందరు భావిస్తున్నారు. వ్యక్తిగత కారణాలు, ఇతర సమస్యలతో అర్థాంతరంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో పలు చోట్ల నిత్యం పోలీసుల ఆత్మహత్యలు జరుగుతూనే ఉన్నాయి. పని ఒత్తిడి, వేధింపులు, వ్యక్తిగత కారణాలు, వివాహేతర సంబంధాలు, వృత్తిపర సమస్యలు ఆత్మహత్యలకు కారణమవుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. పోలీస్ శాఖలో ఆత్మహత్యలు తగ్గాలంటే పోలీసు ఉన్నతాధికారులు కింది స్థాయి సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గించాలంటున్నారు. అప్పుడప్పుడు క్రీడల కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిపుణులతో మోటివేషనల్ ప్రోగ్రామ్స్ నిర్వహించి పోలీసులలో ధైర్యాన్ని పెంపొందించేలా చూడాలని పలువురు సూచిస్తున్నారు. ఎలాంటి సందర్భాన్నైనా ఎదిరించేలా ప్రతి ఒక్క పోలీస్‌లో ధైర్యం నింపేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ.. వారి కోసం ప్రత్యేకంగా నిపుణులతో కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రా యపడుతున్నారు. సమాజానికి 'రక్షణ కవచం'గా నిలిచే పోలీసులు.. ధైర్యం కోల్పోతే ఆందోళనకర



మిగతా 4వ పేజీలో..



## అణగారిన వర్గాల అవిశ్రాంత పోరాటయోధుడు అంబేద్కర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి:**

అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన యోధులు బాబాసాహెబ్ అంబేద్కర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ట్యాంక్ బండ్ వద్ద రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు.మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం కృషి చేస్తోందని చెప్పారు.డాక్టర్ అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,పలువురు నేతలు పాల్గొన్నారు.



## అంబరాన్ని అంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు

**వేద న్యూస్, దామరచర్ల :**

దామరచర్ల మండల కేంద్రంలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, మాజీ ఎంపీపీ నందిని రవితేజ లతో పాటు పార్టీ పెద్దలు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమానికి పలు పార్టీ పెద్దలు, నాయకులు, కుల సంఘాల అధ్యక్షులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.కాగా ముఖ్యఅతిదులుగా డి.ఎస్.పి

మిగతా 4వ పేజీలో..

## రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**





సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ లతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడతూ సమానత్వానికి శిల్పి,రాజ్యాంగానికి నేత, బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆయన ఆలోచనలు, ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమేనని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక చారిత్రాత్మక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. భాంతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని సాధించుకుందామన్నారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ భారతీయ సమాజానికి అంబేడ్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందన్నారు. భారత దేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించ డంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొని యాడారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమని, నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఉపకులాల గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి:**

సామాజిక న్యాయం కోసం అందరికీ సమాన అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో, డా.బీఆర్ అంబేద్కర్ జయంతి ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా మంత్రి వర్గ ఉపసంఘం సీఎం రేవంత్ రెడ్డికి జీవో తొలి కాపీని అందజేసింది. సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, పోరిక బలరాం నాయక్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గూడు కోసం.. తూర్పు జర్నలిస్టుల గోడు

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నిరహార దీక్ష
- ఇండ్లు సాధించే వరకు పోరాటం ఆగదంటున్న తూర్పు జర్నలిస్టులు

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**






యూనియన్, సంఘాలకు అతీతంగా జర్నలిస్టుల హక్కుల కోసం చేస్తున్న నిరాహార దీక్షకు బిఆర్ఎస్, బీజేపీ నాయకుల మద్దతుతో పాటు ఇతర సంఘాలు ఎవరు కలిసొచ్చినా స్వాగతిస్తామని తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు ముక్త కంఠంతో తెలిపారు. సోమవారం ఉదయం వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని పేర్కొంటూ వినతిపత్రం సమర్పించి బైక్ ర్యాలీతో దేశాయిపేటలోని లక్ష్మీ టౌన్షిప్ లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు ఏర్పాటు చేసుకున్న దీక్ష శిబిరానికి చేరుకొని మరణించిన జర్నలిస్టులకు తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు నివాళులు అర్పించి దీక్ష ప్రారంభించారు. నిరాహార దీక్షలో బిఆర్ఎస్, బిజెపి, యూనియన్ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సాధించే వరకు న్యాయ పోరాటం కోసం నిరసన దీక్షలు చేస్తామని అందులో భాగంగా సోమవారం, మంగళవారం, బుధవారం మూడు రోజుల పాటు దీక్షలు కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు. ఈ జర్నలిస్టుల న్యాయ పోరాట దీక్షలో తప్పుడు ప్రచారం చేయడం హేయమైన చర్యగా పరిగణలోకి తీసుకుంటామని కనీస హక్కుల సాధన పోరాటంలో రాజకీయ రంగు కావాలని

మిగతా 4వ పేజీలో..

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో అంబేద్కర్‌కు ఘననివాళి

**వేద న్యూస్, వరంగల్ :**

భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో వారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని ఆశయ సాధనకై పునరాంకితమవుతామని ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షుడు బొడిగె శ్రీను, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, రాంచందర్, తోట తిరుమల్, సాయి ప్రదీప్, దయాకర్, రాజన్‌బాబుతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఐపీఎస్ ప్లే స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**వేద న్యూస్, భీమారం :**

భీమారం ప్రాంతంలోని ఐపీఎస్ ప్లే స్కూల్ లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్కూల్ చైర్మన్, బీజేవైఎం హనుమకొండ జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ హాజరై, విద్యార్థులను ఆశీర్వదిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే, స్కూల్ కరస్పాండెంట్ తీగల సరితా దేవి, టీచర్లు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కాగా చిన్నారుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## గ్రంథాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి :

సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసిన అనంతరం గ్రంథాలయ పాఠకులను ఉద్దేశించి మాట్లాడారు. మీరందరూ మన జిల్లా గ్రంథాలయంలో చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించి మహనీయుడు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇంచార్జీ కమటం మల్లయ్య, గ్రంథాలయ సిబ్బంది, సాయి, మహేష్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

## మానవీయతకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు చిరస్మరణీయం



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

మానవ సమాజ ఉన్నంతవరకు మానవీయ విలువలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు ఎంతో చిరస్మరణీయమైనవి సికెఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.ధర్మారెడ్డి తెలిపారు. బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం దేశాయిపేటలోని సికెఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాతగా బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు ఎంతో శ్లాఘ నీయమన్నారు. భారత సమాజంలో రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలకు ఎంతటి ప్రాధాన్యం డాక్టర్ అంబేద్కర్ సేవలకు అంతే ప్రాధాన్యం ఉందను తెలిపారు. బ్రిటిష్ పాలనలో సాంఘిక వివక్ష ను నిరసిస్తూ అణగారిన అట్టడుగు వర్గాల హక్కుల కోసం నినదించి భారత రాజ్యాంగ రూపకల్పన చేయడం లో బిఆర్ అంబేద్కర్ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమన్వయకుడు ఎస్ అనిల్ కుమార్, అధ్యాపకులు కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, గెస్ట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి :**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. సమాజంలో నాలుగు స్థంబాల్లో జర్నలిజానికి ఒక ఉన్నత స్థానం కల్పించిన మహనీయులు డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ అని తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు తొగరి కరుణాకర్ అన్నారు. ఈ సందర్బంగా అంబెడ్కర్ 134 వ జయంతి వేడుకలు రాజన్న ఆలయం ముందున్న కాంస్య విగ్రహానికి యూనియన్ జర్నలిస్ట్ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ ప్రజలందరికి చదువు, ప్రశ్నించే తత్వం పాఠాలు నేర్పించారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ సామాన్యునికి సైతం హక్కులు కల్పించి వాటిని ప్రతీ ఒక్కరు పొందాలని అంబెడ్కర్ కలలు కన్నారన్నారు. ఫెడరేషన్ సభ్యులతో కలిసి పూలమాల వేసిన అనంతరం రాజన్న ఆలయానికి వచ్చిన 150 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సుంకరి నరేందర్, ఎండి రఫిక్, సయ్యద్ షబ్బీర్, గొల్లపల్లి వేణు, కోటగిరి రాజశేఖర్, మరుపాక నాగార్జున, ముత్యం రాము, వెంకటస్వామి, సిద్ధంశెట్టి వేణు, మూర్తి రెడ్డి, మునిష్, భరత్, వెల్దండి సదానందం, చంద్రశేఖర్, శ్రీధర్, లాల చంద్రశేఖర్, నిమ్మశెట్టి రాజు, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ అధ్యాపకురాలికి ఆర్థిక సహాయం



**వేద న్యూస్, హనుమకొండ:**

జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కోరుట్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మ్యాథ్స్ లెక్చరర్ వుప్పుల అర్చనను సోమవారం వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఈ.వి. శ్రీనివాస్ రావు, కోస్గి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసులు, లెక్చరర్ సత్యనారాయణ, హన్మకొండ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాసరి మురలీధర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం, ఆమె చికిత్స కోసం రూ. 30వేలు ఆర్థిక సహాయాన్ని కోస్గి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది అందజేశారు.

## వెంకన్నకు పరామర్శ



**వేద న్యూస్, మరిపెడ:**

గత కొద్ది రోజులు క్రితం కిడ్నీ సర్జరీ చేయించుకుని,ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న పోస్ట్ వెంకీ వెంకన్నని సోమవారం మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల నాయకులు, పెద్దలు,యువకులు తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతాలను ఆచారించాలి



**వేద న్యూస్,ఎన్టీపీసీ జ్యోతినగర్ :**

ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచారించాలని బీజేపి పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎన్టీపీసీ ఎఫ్ సిఐ క్రాస్ రోడ్డు లోని అంబేద్కర్ విగ్రహం కు పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, కోడూరు రమేష్ , నాయకులు మచ్చ విశ్వాస్, తడగొండ నరసన్న,కుడుముల సంజీవ్,అందె రాజకుమార్ చారి, సిలువేరు అంజి, పల్లికొండ నర్సింగ్, ఈదూనూరి చిరంజీవి, పంగ రవి,బండారి శ్యామ్ పటేల్, బియ్యాల మహేందర్, మదర బోయిన రాకేష్,అపర్ణ, జక్కుల పద్మ,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా భారీ బైక్ ర్యాలీ



**వేద న్యూస్, వరంగల్:**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కరిమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద ఘనంగా నిర్వహించారు. సోమవారం కరీమాబాద్ అంబేద్కర్ భవన్ వద్ద మహనీయుల విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. కరీంనగర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్కుల రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్, భవన కమిటీ అధ్యక్షులు నీల మల్లేశం, మహిళా నాయకురాలు తరాల రాజమణి, వాడ పెద్దలు కదారి కుమార్ పాల్గొని పూలమాలలు సమర్పించి ఘనంగా మోటర్ బైక్ ర్యాలీని ప్రారంభించారు. అంబేద్కర్ భవన్ పురవీధుల నుండి బైక్ ర్యాలీ కొనసాగగా ఉర్సు గుట్ట సిఎస్ఆర్ గార్డెన్ నుండి హనుమకొండ సర్కిల్ బయలుదేరి అక్కడినుండి తిరిగి మున్సిపల్ కార్పొరేషన్ వద్దకు చేరుకొని మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ఘనంగా మోటార్ బైక్ ను ర్యాలీని కొనసాగించారు. ప్రతి సంవత్సరం లాగా పెద్ద ఎత్తున బైక్ ర్యాలీని కొనసాగిస్తూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని స్మరించుకుంటూ వాడవాడలా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తరాల రవితేజ, కోశాధికారి బొమ్మల రాంప్రసాద్, ఈజన సంఘం నాయకులు నీలం స్వామి, బొమ్మల గౌతం, తరాల సారయ్య, ఒగ్గుల నరేందర్, నీలం రాజు, కారం శెట్టి శంకర్,మహిళా నాయకులూ ఎరుకుల కళావతి, కదారి మనోహర, సురేష్, సిద్ధార్థ,వినోద్, రవితేజ, సుమారు 100 మంది కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి :**

అంబేద్కర్ జయంతి సందర్భంగా సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ప్రతీ ఒక్కరికీ రాజ్యాంగం గొప్పతనం తెలియాలన్నారు.

## భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**వేద న్యూస్, కాజీపేట:**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం కాజీపేట భారత ఆహార సంస్థలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్ కుమార్ మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేద్కర్ ఒక మతానికి, ఒక జాతి కి సంబంధించిన వ్యక్తి కాదు భారత దేశంలోని ప్రతి ఒక్కరికీ సంబంధించిన వ్యక్తి అని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే భారత, రాష్ట్ర ప్రభుత్వంలు నడుస్తున్నాయని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ప్రసాద్, శరవరణ్, జగదీశ్, హరికిషన్, ఐత రాజు, కార్తీక్, కృష్ణ, విజయ్, కుందన్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## – మాజీ జెడ్పీటీసీ వంగాల రమాదేవి నారాయణరెడ్డి

**వేద న్యూస్, శాయంపేట:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి పురస్కరించుకొని, మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన మాజీ జెడ్పిటిసి వంగాల రమాదేవి నారాయణరెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన మహానుభావుడని వారు కొనియాడారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మేధావి అంబేద్కర్ అనివారు అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని సామాజిక అభివృద్ధికి పాటుపడాలని కోరారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా మారిందన్నారు. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారు. తరతరాల భవిష్యత్తుకై రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలనివారు అన్నారు. అనంతరం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులను కానుకగా అందించారు. అంబేద్కర్ కూడలి వద్ద అందరికీ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులూ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది..!

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణికి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది అన్నారు. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెచప్పుడు అంబేద్కర్

**వేద న్యూస్, వేములపల్లి :**

పేద ప్రజల గుండెచప్పుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మాల స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు నామ సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీ ఎరుకలగుట్ట ఎక్స్ రోడ్డు వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత భారత జాతికి గొప్ప నాయకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో కుల వివక్ష అంటరానితనం రూపు మార్చడానికి అనేక విధాల కృషి చేస్తున్న వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆనాడు ఉన్నటువంటి బ్రాహ్మణులు, బడుగు వర్గాలు దళిత వర్గాలను. చిన్న చూపుగా చూస్తున్నటువంటి తరుణంలో అగ్రవర్ణ ఆధిపత్యం కులాలపై పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. సమాజంలో ప్రజలందరికీ సమాన వాటా కావాలి అంటే ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉంటేనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని బడుగు బలహీన వర్గాల అందరికీ ఓటు హక్కు అందేలా కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు విద్యా ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ముందుకు పోతున్నారు అంటే అది కేవలం బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితమే ఆయన అన్నారు. ఆయన చేసినటువంటి సేవలు ఆయన ఆశయ సాధనకు పేద బడుగు బలహీన వర్గాలందరూ కూడా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరాల గురువా రావు, రాంబాబు,పళ్ళ సుధాకర్,ముత్యాల రవి,పల్ల



విజయ్,ఇటమల్ల జనార్ధన్,సైదారావు,ఇట్ట మల్ల రామలింగయ్య, ఇట్టమల్ల నవ్య,రమ్య వరుణ్,విజయ్, మంగళగిరి తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**వేద న్యూస్, శాయంపేట:**

భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేటలోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గోన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంబేద్కర్ సెంటర్ నుండి రైతు వేదిక వరకు పాదయాత్ర చేశారు. రైతు వేదికలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరచేర్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా, రైతులకు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేల ఆర్థిక భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ భారతికి శ్రీకారం చుట్టడం ఆ మహనీయుడికి ఘన నివాళి అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## నెక్కొండలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**వేద న్యూస్, నెక్కొండ :**



నెక్కొండ కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కిఅశోక్, పూలమాలవేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచలోని జ్ఞానాన్ని తనదైన దృష్టితో అర్థం చేసుకొని దాన్ని భారత సమాజ తీరుకు అన్వయించి, లోతుగా పరిశోధించి, తనకంటూ ఒక ప్రత్యేక పరిచయం అవసరం లేకుండా చేసుకున్న గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన జీవితం, పోరాటం, రచనలు అన్ని సందేశాత్మకం. సమాజ శ్రేయస్సు, అట్టడుగు వర్గాల ప్రయోజనం కోసం చేసిన ఏ ఆలో చనలైనా, ఏదో ఒక రోజు ఈ ప్రపంచం గుర్తించక తప్పదనీ 'పెట్టుబడి' రాసిన కారల్ మార్క్స్, అభ్యుదయ సాహిత్యం రాసిన 'గురజాడ' లను గుర్తించి నట్లుగానే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యక్తిత్వానికి సమకాలీన దేశ రాజకీయాల్లో నేడు చాలా ప్రాధాన్యత వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,ఈదునూరి ప్రభాకర్, షబ్బీర్, ఆవులశ్రీనివాస్ లావుడ్య తిరుమల్, మహ్మద్ అఫ్జల్, కొత్తకొండ గణేష్,కక్కెర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలో

# ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుండాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాష అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారన్నా రు. సమాజంలో కుల వివక్ష నశించి ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేశారన్నా రు. అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ సంగు గంగాధర్,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్(ఎలక్షన్ డిటి), కృష్ణయ్య ఎస్.కె అబ్బాస్,ఉమెర్ బేగం, రవీందర్ రెడ్డి,కత్తి శ్రీనివాస్ రెడ్డి, హిమబిందు, మౌలానా, తైసిన్, శ్రావణి, అమీర్, అంజి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం వల్లే ప్రతిఒక్కరికి సమాన హక్కులు

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను,పదవులను పొందగలుగుతున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద శాసనసభ్యులు జగదీష్ రెడ్డి, మందుల సామేల్ సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ వల్లనే అందరికి విద్యాతో పాటు సమాన హక్కులు ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి అని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు .

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను నేటి నుండే అమలులోకి తీసుకురానుందని, ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు. చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి



రాంబాబు, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, డిటిడిఓ శంకర్, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డి ఆర్ డి ఏ పి డి వివిఅప్పారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, టీఎన్జీవో సెక్రెటరీ దున్న శ్యామ్, వివిధ సంఘాల నాయకులు చిన్న శ్రీరాములు, తప్పెట్ల శ్రీరాములు, అంజాద్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతోనే అందరికీ సమన్యాయం

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆరపేట, ఏకిన్ పూర్, కోరుట్ల పట్టణలలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూప కల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన అందించిందని అన్నారు.

వేద న్యూస్

మంగళవారం ఏప్రిల్ 15, 2025



## ఎన్టీపీసీలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం

**వేద న్యూస్,ఎన్టీపీసీ జ్యోతినగర్:**

రామగుండం ఎన్టీపీసీ తెలంగాణ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అరవింద్ కుమార్,తెలంగాణ ఎన్టీపీసీ ప్రాజెక్ట్ జిఎం ఆలోక్ కుమార్ త్రిపాఠి, సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అగ్నిప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగహన కలిగి ఉండాల న్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 14వ తేదినుంచి 20 వరకు జాతీయ అగ్నిమాపక సేదా దినోత్సవంగా జరుపుకొంటారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉద్యోగులు, సాధారణ కార్మికులు, పాఠశాల పిల్లలకు అగ్నిమాపక అవగాహన తరగతులు (ఉపన్యాసం,ప్రదర్శనలు) నిర్వహిం చబడతాయని తెలిపారు. ఆ క్విజ్ పోటీతో పాటు, ఎన్టీపీసీ పాఠశాల పిల్లలు, గృహిణులు, ఉద్యోగులు, సాధారణ కార్మికుల మధ్య వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి చివరి రోజు బహుమతులు అం దజేస్తామని చెప్పారు.అనంతరం అగ్నిమాపక భద్రతా అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. ఎన్టీపీసీ ఎజీఎం హెచ్ఆర్ బిజోకుమార్ సిగ్ధర్, సిఐఎస్ఎఫ్ సిబ్బంది,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## సుభాష్ నగర్‌లో బీజేపీ ఆఫీస్ ప్రారంభం

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి :**

వేములవాడ పట్టణంలో ప్రతీ వార్డులో భారతీయ జనతా పార్టీ ఆఫీసులు ప్రారంభ ఉత్సవాలలో భాగంగా సుభాష్ నగర్ లోని ఆరు వార్డులకు సంబంధించిన బిజెపి పార్టీ ఆఫీస్ ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సంద ర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ వాడవాడల పార్టీ ఆఫీసులు ప్రారంభించి జెండా కార్యక్రమాలు నిర్వహించుకుని వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచ ేస్తున్నామని తెలియజేశారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహానీయులైనటువంటి వారి జయంతి రోజున వేములవాడలో భారతీయ జనతా పార్టీ ఆఫీసు ప్రారంభించడం అనందంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పట్టణ ఉపాధ్యక్షులు పట్టణ కార్యదర్శులు పూర్తిస్థాయి పట్టణ కమిటీ సభ్యులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## వెంకన్నకు రూ. 10వేలు ఆర్థిక సహాయం

**వేద న్యూస్, మరిపెడ :**

అనారోగ్యంతో బాధపడుతున్న మరిపెడ మండలానికి చెందిన వెంక న్నను డాక్టర్ వివేక్ సోమవారం పరామర్శించి పదివేల రూపాయల ఆర్థి క సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి పీ,ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, కిసాన్ పరివార్ వెంకన్న, వెంకటేశ్వర్లు, విష్ణు నాయక్, గణేష్,శంకర్ నాయక్,శివవర్మ నాయక్ తదితరులు ఉన్నారు.




## దివ్యాంగుల మధ్య అనితా రెడ్డి జన్మదిన వేడుకలు

**వేద న్యూస్,హన్మకొండ :**

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను స్పందన మానసిక దివ్యాంగుల, భధిరుల ఆశ్రమములో నిర్వహించుకు న్నారు. ముందుగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు ఉపయోగపడే పుస్తకాలు అందించి పండ్లు, స్వీట్లు అందజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ తన పుట్టిన రోజు ఈ కల్మషం ఎరుగని ఈ మానసిక దివ్యాంగుల పిల్లల మధ్య జరుపుకో వడం సంతోషంగా ఉందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా తన పుట్టిన రోజు ఇలా అనాధలు, ,దివ్యాంగుల మధ్యనే చేసుకుంటున్నాని వీరికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని తెలిపారు. మానవ సేవనే మాధవ సేవ అని మానసిక దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమతో వ్యవహరించాలని అన్నారు. పార్టీల పేరిట డబ్బులు వృథాగా ఖర్చు చేసేకంటే ఇలా అందరికి సంతోషాన్నినిచ్చేలా ప్రతి ఒక్క రూ తమ జన్మదినోత్సవాలు ఇలా దివ్యాంగులు అనాధల మధ్య చేసుకోవడం వీరి పట్ల ప్రేమగా వ్యవహరిస్తే వీరికి అందరూ ఉన్నారన్న భావన కల్పించిన వారమవుతామని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సుచరిత, హరిత, వసుధ, అలేఖ్య, భార్గవి పాల్గొన్నారు.

- వాహనదారులకు ప్రమాదాలు..!
- పోలీసుల విజ్ఞప్తులు గాలికి వదిలేసిన రైతులు..!



# రోడ్లపై ధాన్యం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**

జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాలకు స్థలాలు లేక రైతులు వరి ధాన్యాన్ని రోడ్డుపై ఆరబోస్తున్నా రు. దీంతో రాత్రిపూట ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాలు తప్పడం లేదు. జిల్లాలో పలువురు రైతులు వరి ధాన్యాన్ని ఆరబోసి కుప్పలు తెప్పలుగా రాళ్లను పెట్టడం వలన వాహనదారులు రోడ్డు మార్గంలో ప్రయా ణించేటప్పుడు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే పోలీసులు రోడ్లపై ధాన్యాన్ని పోయావద్దని రైతులకు సూచించారు. అయితే పోలీసుల విజ్ఞప్తులను పట్టించుకో కుండా రైతులు రోడ్డుపై దాన్యాన్ని పోస్తున్నారు. దీంతో వరి ధాన్యం గమనించక ప్రమాదానికి గురై మరణించిన ఘటనలు కూడా ఉన్నాయి. గత సంవత్సరం యువకులు ద్విచక్ర వాహనంపై రాత్రి సమయంలో చీమంలో నుండి ఒట్టి కాంపౌండ్ వైపు వెళ్తుండగా రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యం గమనించక ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించారు. అంతేకాదు తుంగతుర్తి వెలుగుపల్లి స్టేజి వద్ద గత సంవత్సరం ఆరబోసిన ధాన్యం కుప్పను గమనించక రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారుడు ప్రమాదానికి గురైన సంగతి విదితమే. అదేవిధంగా భీమారం మిర్యాలగూడ రోడ్డు మార్గంలో వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడం వలన వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత సంవత్సరం వరి ధాన్యాన్ని రోడ్డుపై ఆరబోయడం వలన శ్రీ రామలింగేశ్వర దేవాలయ మాజీ చైర్మన్ మేకల వెంకన్న వరి ధాన్యాన్ని గమనించక తీవ్ర గాయాల పాలయ్యారు. కాగా పోలీసులు ఇప్పటికే వరి ధాన్యం రోడ్డుపై ఆరపోయేవొద్దని సూచిస్తున్నారు. ఇప్పటికైనా రైతులు గమనించి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్

**వేద న్యూస్, వేములవాడ ప్రతినిధి :**

అంబేద్కర్ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణం లో అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వం పక్షాన కాంస్య విగ్రహా న్ని ఏర్పాటు చేశారు.ఈ కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం తాను మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి ఎకరం భూమి సేకరణ నిధులు మంజూరు,రాజకీయాలకు అతీతంగా వేములవాడ అభివృద్ధి,రాజన్న ఆలయ అభివృద్ధికి గత బడ్జెట్‌లో రూ.50 కొట్లు, మొన్నటి బడ్జెట్‌లో 100 కొట్లు కేటించండం జరిగిందన్నారు.అన్నదాన సత్రంకు రూ.35 కోట్లతో నిర్మా ణం కోసం టెండర్లు పూర్తి,వేములవాడ పట్టణ అభివృద్ధి, రాజన్న ఆలయ అభివృద్ధి రెండు కళ్ళలా ముందుకు పోతు న్నామన్నారు.ఆగమ శాస్త్ర ప్రకారంగా రాజన్న ఆలయ అభివృద్ధి,శృంగేరిపీఠాధిపతి,బ్రాహ్మణుల నుండీ సూచనల తీసుకొని ముందుకు పోతున్నామని రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు,రాజన్నకు ప్రతీ రోజూ జరిగే ప్రతీ పూజలు యదావిధిగా జరుగుతాయన్నారు. రాబోవు రోజుల్లో వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ది చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ గీతే,గ్రంథాలయ ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ,ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

### ఈ నెల 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు

**వేద న్యూస్, వరంగల్ జిల్లా:**



అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జె న్సీ, సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్ని మాపక వారోత్సవాల నేపథ్యంలో వరం గల్ జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ (గోడ పత్రిక) పాంప్లెంట్ (కరపత్రం) ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజ లు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఒక అతి చిన్న నిప్పురవ్వను అలక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చుని, దేశసంపద ధ్వంసం కావచ్చని కాబట్టి అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ లు ప్రవీణ్ కుమార్, భోగి సువర్ణ సురేష్, దిడ్డి కుమారస్వామి, డిఎఫ్ఓ కే వి సతీష్ కుమార్, ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు, ఎసిపి నందిరాం నాయక్, జమేధార్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాకీ..ఆత్మస్థైర్యం కోల్పోవద్దు..!

మొదటి పేజీ తరువాయి

పరిస్థితులు ఏర్పడుతాయని, డిపార్ట్‌మెంట్ ఈ విషయమై దృష్టి సారించాలని రిక్వెస్టు చేస్తున్నారు.

**ఇటీవల కాలంలో రాష్ట్రంలో పలు పీఎస్‌ల పరిధిలో జరిగిన కొన్ని సూసైడ్ ఘటనలు**

- కుటుంబ కలహాలతో ఏఆర్ కానిస్టేబుల్ గుగులోతు నీలా (28) ఇంట్లో ఉరివేసుకొని సూసైడ్ చేసుకున్నారు.
- ఫ్యామిలీ ఇష్యూస్ వల్ల ఏఆర్ ఎస్ఐ స్వర్ణపాక లక్ష్మీ నర్సు (38) ఆత్మహత్య చేసుకున్నారు.
- అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపానికి గురైన కానిస్టేబుల్ రంగనాథ్ రావు (36) ఉరేసుకుని సూసైడ్ చేసుకున్నారు.
- కానిస్టేబుల్ జనావత్ కిరణ్(36)అనారోగ్య సమస్యలు, కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు అనుమానించారు.

## మహానీయులను స్మరించుకోవడమే ఘన నివాళి

- ఎస్పీ మహేష్ బి గితే

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి :**



మహానీయులను స్మరించుకోవడమే వారికి మనం ఇచ్చే ఘన నివాళి అని అంబే ద్కర్ ఆశయాల దిశగా ప్రతి ఒక్క రు ముందుగు సాగాలని ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బిగితే. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా,అన్ని వర్గాల ప్రజలకు సమాన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు.

అంబేద్కర్ జీవి తం,బోధనల నుండి ప్రేరణ పొంది,ఆయన ఆశయాల దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన అంబేద్కర్ జయంతి వేడుకలు

మొదటి పేజీ తరువాయి

బైరం గంగాధర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కందుల గోవింద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసన సభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను అంబేద్కర్ ఆశయాల కోసం పోరాడుతానని, అంబేద్కర్ సిద్ధాంతాన్ని పాటిస్తానని అన్నారు. అంబేద్కర్ ఒక జాతికి సంబంధించిన వాడు కాదని అంబేద్కర్ అందరివాడు అని ఆయన రచించిన రాజ్యాంగం వలనే ఈరోజు భారతదేశంలో ప్రజా స్వామ్య వ్యవస్థ నడుస్తుంది అని తెలియజేశారు. అంతేకాకుండా దామరచర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ ను కట్టి అందులో ఒక లైబ్రరీ కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటు వంటి డిఎస్పి గంగాధర్ ఈ కార్యక్రమాలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి అంబేద్కర్ చిత్రపటం మరియు డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ జీవిత సిద్ధాంతం అనే పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు కులసంఘాల నాయకులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**వేద న్యూస్, దామరచర్ల :**



దామరచర్ల మండలం తిమ్మాపురం గ్రామంలో సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఒక పర్వదినంగా ఆచరించారు. తిమ్మాపురం గ్రామపంచాయతీ ఇంచార్జ్ కోట ఈశ్వర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ధనావత్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామంలోని దళిత వాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చినటువంటి సన్నబియ్యాన్ని కోట గురవయ్య ఇంటిలో అందరూ కలిసి వండుకొని సహపంక్తి భోజనాలు చేయడం జరిగింది.అనంతరం రూపావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల మేలుకోరి ప్రతివాడు కడుపునిండా అన్నం తినాలి అనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ పథకం ఏర్పాటు చేసిందన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆయన ఆలోచనలను కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేయగలదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీకాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్,మాజీ ఉపసర్పంచ్ భాషనాయక్,తిమ్మాపురం యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ నాయక్, కోటనవీన్,కిన్నెర సైదులు,లక్ష్మణ నాయక్,మస్తాన్, శత్రు నాయక్,శివనాయక్, రాంబాబు,పటాన్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు జర్నలిస్టుల గోడు

మొదటి పేజీ తరువాయి

అంటిస్తే ఊరుకునేది లేదని అన్నారు. అసత్య ప్రచారాలు చేస్తూ బురదజల్లే ఆలోచనలు మాను కోవాలని కొందరి నాయకులకు దీక్ష శిభిరం నుండి హెచ్చరించారు. తమ ప్రయత్నం ప్లాట్లు, డబుల్ బెడ్ రూమ్స్ కనీస హక్కులు సాధన కోస మేనని అందులో ఎక్కడ పదవులు, అధికారం లేదని తేల్చి చెప్పారు. ఈ దీక్షలో వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073